

సాక్షి గణపతికి విశేష పూజలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలమహాక్షేత్రంలో లోకకల్యాణార్థమై బుధవారం సాక్షిగణపతి స్వామికి పంచామృతాలు, శుద్ధజలంతో అభిషేకం చేసి విశేషపుష్పార్చన, నివేదన చేపట్టారు.



శనగలబసవన్నకు పరోక్షసేవ

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల క్షేత్ర పరిధిలోని నందీశ్వరుడికి బుధవారం పరోక్షసేవ నిర్వహించారు. త్రయోదశిని పురస్కరించుకుని దేవస్థానం అధికారులు ఈ కార్యక్రమం చేపట్టారు.



ఊరంతా పెరటి తోటలు!

దొర్నిపాడు మండలం అమ్మిరెడ్డినగరం గ్రామంలో ప్రతి ఇంటికీ ఒక పెరటి తోట ఉంది. పండ్లు, పూల మొక్కలు పెంచడంలో ఈ గ్రామస్తులు ఆదర్శంగా నిలుస్తున్నారు.

8లో

మొక్కజొన్న రైతుకు మద్దతు

- అకాల వర్షంతో నష్టపోయిన రైతుకు ప్రభుత్వం అండ
- జిల్లాలో 40 ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు
- రబీ దిగుబడుల విక్రయాలకు పచ్చజెండా
- చురుగ్గా ఆర్‌బీకేల్లో విక్రయ రిజిస్ట్రేషన్లు
- క్వింటాకు రూ.1,962 మద్దతు ధర
- ఒక్కొక్కరి నుంచి గరిష్టంగా వంద క్వింటాళ్ల కొనుగోలు

వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్నదాతకు అండగా ఉంటోంది. విత్తనం మొదలుకుని పంటచేతి కందే వరకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తూ వెన్నుదన్నుగా నిలుస్తోంది. జిల్లాలో అకాల వర్షాలతో నష్ట పోయిన మొక్కజొన్న రైతు గట్టెక్కేలా కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తెచ్చింది. అరకొరగా తడిచిన దిగుబడులు కూడా ఆయా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకునే అవకాశం కల్పించడంతో రైతులు ఊరట చెందుతున్నారు. రైతుపరపతి సంఘాలు, కేడీసీఎంఎస్ పాయింట్లలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో రైతులు ఆర్‌బీకేల్లో విక్రయ రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు.



కోవెలకుంట్లలో విక్రయానికి సిద్ధం చేస్తున్న మొక్కజొన్న

కోవెలకుంట్ల: ఆరుగాలం కష్టించి పండించిన మొక్కజొన్న పంట ఉత్పత్తులను రైతులు దళారుల చేతిలో పెట్టి నష్టపోకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోళ్లపై దృష్టి సారించింది. జిల్లాలోని 29 మండలాల పరిధిలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో మొక్కజొన్న పంటలో ఆశించిన స్థాయిలో దిగుబడులు రావడంతో రైతులు రబీలో మొక్కజొన్న సాగుపై ఆసక్తి కనబరిచారు. జిల్లాలో 15 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు సాధారణ విస్తీర్ణం కాగా ఆయా మండలాల్లో ఎనిమిది వేల ఎకరాల్లో సాగైంది. అత్యధికంగా నందికొట్కూరు, ఆత్మకూరు, కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్లలో సాగు చేశారు. కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్‌లోని కోవెలకుంట్ల మండలంలో 775 ఎకరాలు, సంజామల 1,033, అవుకు 1,375, కొలిమిగుండ్ల మండలంలో 120 ఎకరాల్లో రైతులు మొక్కజొన్న పంటను సాగు చేశారు. 105 నుంచి 110 రోజులు పంటకాలంకాగా విత్తనాలు, రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులు, కోత, నూర్పిడి, తదితర పెట్టుబడుల రూపంలో ఎకరాకు రూ. 15 వేలు వెచ్చించారు. ఈ ఏడాది జిల్లాలో రబీ సీజన్‌లో కొన్ని ప్రాంతాలు మినహా వాతావరణం అనుకూలించి మిగిలిన ప్రాంతాల్లో మొక్కజొన్నలో ఆశించిన స్థాయిలో దిగుబడులు లభించాయి. ఎకరాకు 25 నుంచి 28 క్వింటాళ్ల దిగుబడులు వచ్చాయి. ఏటా ఖరీఫ్ సీజన్‌లో పండించిన మొక్కజొన్న దిగుబడులను విక్రయించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తోంది. ఈ ఏడాది రబీ సీజన్‌లో పండించిన మొక్కజొన్న దిగుబడుల కొనుగోలుకు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో 40 కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తెచ్చింది. ఆయా మండలాల్లో ఉన్న రైతుపరపతి సంఘాలు, కేడీసీఎంఎస్ పాయింట్లలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. రైతులు ఆయా గ్రామాల పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో విక్రయ రిజిస్ట్రేషన్లు చేయించుకుని కొనుగోలు కేంద్రాలు దిగుబడులను విక్రయించాల్సి ఉంది. పది రోజుల నుంచి ఆయా ఆర్‌బీకేల్లో విక్రయ రిజిస్ట్రేషన్లు చురుగ్గా కొనసాగుతున్నాయి.

20 రోజులకే నగదు జమ..

స్థానిక వ్యవసాయ సబ్ డివిజన్‌లోని కోవెలకుంట్ల, సంజామల, ఉయ్యాలవాడ మండలాల్లో మొక్కజొన్న రైతులు అకాల వర్షం నష్టపోయారు. అరకొరగా తడిచిన దిగుబడులు కూడా ఆయా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకునే అవకాశం కల్పించడంతో రైతులు ఊరట చెందుతున్నారు. మార్కెట్‌లో క్వింటా రూ. 1,850 నుంచి రూ.1,900 లోపే ఉండటంతో ప్రభుత్వం క్వింటాకు రూ.1,962 మద్దతు ధర కల్పించి ఉత్పత్తులను కొనుగోలు చేస్తుండటంతో రైతులు హర్షం చేస్తున్నారు. దిగుబడులు దళారులపాలు కాకుండా రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయాలు జరిపేందుకు అవకాశం కల్పించడంతో దళారుల అక్రమాలకు చెక్ పడినట్లు అయింది. ఒక్కో రైతు నుంచి గరిష్టంగా వంద క్వింటాళ్ల దిగుబడులు విక్రయించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కొనుగోలు కేంద్రాల్లో దిగుబడులు అమ్మిన 20 రోజులకే నగదు వారి ఖాతాలో జమఅవుతుందని ఆయా వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు.

నియోజకవర్గాల వారీగా కొనుగోలు కేంద్రాలు ఇలా..

నియోజకవర్గం	కొనుగోలు కేంద్రాల సంఖ్య
బనగానపల్లె	08
నంద్యాల	05
ఆళ్లగడ్డ	09
నందికొట్కూరు	11
శ్రీశైలం	04
డోన్	02
గడివేముల(పాణ్యం)	01

59.5 క్వింటాళ్ల దిగుబడులు



1.68 ఎకరాల సొంత పొలంలో ఈ ఏడాది రబీ సీజన్‌లో మొక్కజొన్న పంట సాగు చేశాను. రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులు, తదితర పెట్టుబడుల రూపంలో ఎకరాకు రూ. 15 వేలు వెచ్చించాను. వాతావరణం అనుకూలించడంతో పాటు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాను. మొత్తం విస్తీర్ణానికి సంబంధించి 59.5 క్వింటాళ్ల దిగుబడులు వచ్చాయి.

– పెద్ద రామసుబ్బారెడ్డి, రైతు, ముదిగేడు, సంజామల మండలం

దళారుల బెడద తప్పింది



ఈ ఏడాది రబీ సీజన్‌లో సాగు చేసిన మొక్కజొన్న దిగుబడుల విక్రయానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో దళారుల బెడద తప్పింది. మార్కెట్‌లో ధర తక్కువగా ఉండటంతో ప్రభుత్వం ఆయా మండలాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటా రూ.1,962 ప్రకారం కొనుగోలు చేస్తున్నారు.

– సుబ్బరాయుడు, రైతు, కోవెలకుంట్ల

సద్వినియోగం చేసుకోవాలి



సబ్ డివిజన్‌లోని ఆరు మండలాల పరిధిలో 13 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటయ్యాయి. ప్రభుత్వం క్వింటాకు రూ. 1,962 మద్దతు ధర ప్రకటించింది. పంట నమోదు, ఈకేవైసీ నమోదు చేసుకున్న రైతులు ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. పంట ఉత్పత్తులు కొనుగోలు చేసిన ఇరవై రోజుల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతుంది. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

– కృష్ణమోహన్‌రెడ్డి, ఏడీఏ, కోవెలకుంట్ల

న్యూస్‌రీల్

నైట్ బీట్‌లలో అలసత్వం వహిస్తే చర్యలు



అనుమానాస్పద వ్యక్తి వేలి ముద్రలు పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

బొమ్మలసత్రం: నైట్ బీట్‌లు నిర్వహించే పోలీస్ సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని అడిషనల్ ఎస్పీ రమణ హెచ్చరించారు. నంద్యాల జిల్లా కేంద్రంలోని శ్రీనివాససెంటర్, ఎన్‌జీఓస్‌కాలనీ, బొమ్మలసత్రం, నడిగడ్డ తదితర ప్రాంతాల్లో బుధవారం వేకువజామున ఆకస్మికంగా నైట్ బీట్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసులతో మాట్లాడుతూ అనుమానాస్పద వ్యక్తుల సమాచారం సేకరించాలని సూచించారు. వాహనాల్లో తిరిగి వారిని నిలిపి క్షుణ్ణంగా పరిశీలించి పంపాలన్నారు. ఎవరైనా అనుమానంగా కనిపిస్తే వారి వేలి ముద్రలు సేకరించి పరిశీలించాలని పేర్కొన్నారు. అడిషనల్ ఎస్పీ వెంట సీఐ ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.

8 నుంచి మొక్కజొన్న కొనుగోలు

నంద్యాల: ఈ నెల 8 వ తేదీ నుంచి మొక్కజొన్న కొనుగోలుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని జిల్లా మార్క్‌ఫెడ్ మేనేజర్ నాగరాజు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మొక్కజొన్నకు బయట మార్కెట్‌లో క్వింట మద్దతు ధర రూ.1700 ఉందని, ప్రభుత్వం రూ.1962తో కొనుగోలు చేస్తుందన్నారు. దళారుల మాటలు నమ్మి తక్కువ ధరకు పంటను అమ్ముకోవద్దన్నారు. మొక్కజొన్న విక్రయించే రైతులు స్థానిక ఆర్‌బీకే పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

సోలార్ ప్లాంట్‌తో విద్యుత్ ఆదా



ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న చైర్మన్

నంద్యాల(అర్బన్): నూతన సోలార్ ప్లాంట్ ఏర్పాటుతో విద్యుత్ ఆదా అవుతుందని విజయడెయిరీ చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. స్థానిక డెయిరీలో రూ.4 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 600 కిలోవాట్ల సోలార్ ప్లాంట్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డెయిరీ చైర్మన్ మాట్లాడుతూ ప్లాంట్ ఏర్పాటు ద్వారా నెలకు దాదాపు రూ.7లక్షల నుంచి రూ.8 లక్షల విద్యుత్ చార్జీలు ఆదా చేయవచ్చన్నారు. తాము చేపడుతున్న వివిధ కార్యక్రమాలతో భవిష్యత్తులో డెయిరీ మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు విజయసింహారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్, డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్, డిప్యూటీ డైరెక్టర్ విశ్వనాథ్, ప్లాంట్ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మైనర్లకు బైక్‌లు ఇస్తే పెద్దలపై చర్యలు

బొమ్మలసత్రం: మైనర్లకు బైక్‌లు ఇచ్చి రోడ్లపైకి పంపితే వారి పెద్దలకు లేదా వాహన యజమానులపై చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కె. రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు. మైనర్లు వాహనం నడుపుతూ ఎవరి మరణానికైనా కారణమైతే సదరు వాహనం యజమానిపై 304 సెక్షన్ కింద కేసు నమోదు చేస్తే 10 ఏళ్ల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందన్నారు. అదే గాయపరిస్తే 308 సెక్షన్ కింద కేసు నమోదు చేస్తే 7 ఏళ్ల జైలు శిక్ష పడుతుందన్నారు. ఏప్రిల్ నెలలో డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై 1116 కేసులు, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన కేసులు 1,580 నమోదు చేసి చలానాల రూపంలో రూ.7,98, 415 లక్షలను వసూలు చేశామన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తనిఖీ

నంద్యాల(అర్బన్): నంద్యాల జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ కల్యాణి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సబ్ రిజిస్ట్రార్ సునందను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా నంద్యాల రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించామన్నారు.

జిల్లాలో ఓ మోస్తరు వర్షాలు

నంద్యాల(అర్బన్): జిల్లాలోని పలు మండలాల్లో మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం ఉదయం వరకు ఓ మోస్తరు వర్షం కురిసినట్లు అసిస్టెంట్ డీఆర్‌ఓ ఇన్‌చార్జ్ డీఆర్‌ఓ కామేశ్వర రావు తెలిపారు. అవుకు మండలంలో అత్యధికంగా 49.8 మిల్లీ మీటర్ల వర్షం పడగా నందికొట్కూరు మండలంలో అత్యల్పంగా 1.6 మిల్లీ మీటర్ల వర్షం కురిసిందన్నారు.

డోన్ అభివృద్ధిపై మీరా మాట్లాడేది?

- దొంగసారా కేసులో జైలుకు వెళ్లిన చరిత్ర నీది
- టీడీపీ డోన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌పై ఆర్థికమంత్రి విమర్శలు
- మైనింగ్, ఇసుక మాఫియా అన్నింటిలో మీ పార్టీ నాయకులేనని ధ్వజం



పాదయాత్ర చేస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

ప్యాపిలి: 'దొంగసారా కేసులో మూడేళ్ల పాటు జైలు శిక్ష అనుభవించి వచ్చిన చరిత్ర నీది..మైనింగ్, ఇసుక, రియల్ ఎస్టేట్ మాఫియా నాయకులను వెంట పెట్టుకుని పాదయాత్ర చేస్తున్న ఘనత మీ పార్టీ నాయకుడిది..' మీరా డోన్ నియోజకవర్గంలో అభివృద్ధి గురించి మాట్లాడేది అని ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి టీడీపీ డోన్ ఇన్‌చార్జ్ ధర్మారం సుబ్బారెడ్డి, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేష్‌పై మండిపడ్డారు. స్థానిక బోరెడ్డి పుల్లారెడ్డి ఫ్యాక్టరీ ఆవరణలో బుధవారం సింగిల్ విండో అధ్యక్షుడు బోరెడ్డి రామచంద్రారెడ్డి (రాము) అభినందన సభ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్థికశాఖ మంత్రి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. యువగళం పాదయాత్రలో భాగంగా డోన్ నియోజకవర్గంలోని డి. రంగాపురం నుంచి ఎస్ రంగాపురం వరకు లోకేష్ చేపట్టిన పాదయాత్ర తాము కొత్తగా వేసిన రోడ్లపైనే సాగిందని మంత్రి అన్నారు. గత ప్రభుత్వాలు నంద్యాల నీటి పథకాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని మంత్రి ఆరోపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకానికి అవసరమైన నిధులు కేటాయించి మొత్తం 18 గ్రామాలకు నిరంతరాయంగా నీటి సరఫరా చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో నీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, అయినప్పటికీ టీడీపీ నాయకులు నీటి సమస్య ఉందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో తాను పని చేస్తున్నట్లు తెలిపారు. డోన్-రాయలచెరువు రోడ్డు, ప్యాపిలి-పత్తికొండ తదితర రోడ్లన్నీ డబుల్ రోడ్డుగా మార్చామని చెప్పారు. త్వరలోనే రాచర్ల-బూరుగల రోడ్డును కూడా డబుల్ రోడ్డు చేస్తున్నామన్నారు. చెరువులకు నీటిని నింపే కార్యక్రమం ద్వారా తాగు, సాగు నీటి సమస్య లేకుండా చేస్తున్నామన్నారు.

దొంగ మైనింగ్‌పై 100 కోట్లు పెనాల్టీ నిజం కాదా ?

టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మారం సుబ్బారెడ్డి దొంగసారా కేసులో 3 నెలలు జైలుకు వెళ్లొచ్చాడని, ఇలా ప్రతి దాంట్లో ఆ పార్టీ నాయకులు ఆరితేరారని మంత్రి విమర్శించారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే ప్రస్తుతం టీడీపీ ఇంచార్జ్‌గా ఉన్న వ్యక్తికి దొంగ మైనింగ్ చేస్తున్నాడని 100 కోట్ల పెనాల్టీ విధించిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. టీడీపీ నాయకులు అవినీతి, అక్రమాలు ప్రజలకు తెలుసన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, జెడ్పీటీసీ సభ్యులు బోరెడ్డి శ్రీరామిరెడ్డి, డోన్ మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, సర్పంచ్ లక్ష్మీదేవి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి, హుసేనాపురం సింగిల్‌విండో అధ్యక్షుడు బాలయ్య, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ దిలీప్ చక్రవర్తి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, డోన్ ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, న్యాయవాది నాగభూషణ్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు బోరెడ్డి పుల్లారెడ్డి, రామచంద్రారెడ్డి, కమతం భాస్కర్ రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రపల్లె-పీఆర్ పల్లె రోడ్డు ప్రారంభం

ప్యాపిలి మండల పరిధిలోని చంద్రపల్లె-పీఆర్ పల్లె డబుల్ రోడ్డును (డోన్-రాయలచెరువు) ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. రూ. 46 కోట్లతో వేసిన ఈ రోడ్డు పనులు ఇటీవలే పూర్తయ్యాయి. రోడ్డు ప్రారంభించిన అనంతరం మంత్రి చంద్రపల్లె నుంచి పీఆర్ పల్లె వరకు 8 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. దారి పొడవునా మంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. మధ్యలో పలువురు మహిళా కూలీలు మంత్రిని కలసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు అందుతున్నాయని సంతోషం వెలిబుచ్చారు.



ఏనాడైనా ఆలయాల గురించి ఆలోచించారా?

నియోజకవర్గంలోని అన్ని పురాతన ఆలయాలను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. గుండాల చెన్నకేశవ స్వామి ఆలయాన్ని రూ.10 కోట్లతో, బేతంచెర్ల మండలంలోని మద్దిలేటి స్వామి ఆలయాన్ని రూ.50 కోట్లతో, రాచర్ల సమీపంలోని కంబగిరి స్వామి ఆలయానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీకి చెందిన ఇన్‌చార్జ్‌లు, ఉప ముఖ్యమంత్రి ఏనాడైనా ఆలయాలను అభివృద్ధి చేశారా అని మంత్రి ప్రశ్నించారు. ఓ వైపు తాము ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తుంటే ఓర్వలేక టీడీపీ నాయకులు ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తున్నారని, అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ప్యాపిలి సమీపంలో రూ.50 కోట్లతో ఇంటిగ్రేటెడ్ టర్మినల్ మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

సేవా రంగ పరిశ్రమలకు ప్రోత్సాహం

- 166 పరిశ్రమలకు 16.52 కోట్ల సబ్సిడీ మంజూరు చేస్తాం
- పరిశ్రమల అధికారులతో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

నంద్యాల: జిల్లాలో ఉపాధి అవకాశాలు సృష్టించే సేవా రంగ పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ పరిశ్రమల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ తన చాంబర్‌లో జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. పరిశ్రమల జిల్లా మేనేజర్ శ్రీనివాస యాదవ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్యనారాయణ, ఎస్సీ ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ రామలింగారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 166 సేవారంగ పరిశ్రమలకు రూ.16.52 కోట్లు సబ్సిడీ మంజూరు చేస్తామన్నారు. లైమ్‌స్టోన్, సమాచార సాంకేతికత, ఆరోగ్య సంరక్షణ, క్వారీస్లాబ్స్ తదితర సర్వీసులకు సంబంధించిన పరిశ్రమలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బేతంచర్ల స్లాబ్స్, ఆళ్లగడ్డ రాతి శిల్పాలు తదితర వస్తువుల ఎగుమతులకు రూపొందించిన కార్యచరణ ప్రణాళికను కలెక్టర్ ఆమోదించారు. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్‌లో భాగంగా మన జిల్లాకు సంబంధించి జీఎస్‌డబ్ల్యూ, అల్ట్రాటెక్, రామ్‌కో, జయజ్యోతి నాలుగు సిమెంట్ పరిశ్రమల కార్యాచరణ ప్రణాళికలపై కలెక్టర్ సమీక్షించారు. అమలులో ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా అడ్మినిస్ట్రేషన్ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. వివిధ రకాల పేలుడు పదార్థాలకు సంబంధించిన లైసెన్సులను నూతన మార్గదర్శక సూత్రాల ప్రకారం ఆమోదించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉపాధి హామీ పథకం (పీఎంఈజీపీ)లో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పరిశీలించాలని పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్, లీడ్ డిస్టిక్ మేనేజర్‌ను కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ రామలింగారెడ్డి సూచించిన బేతంచర్ల డ్రైపోర్ట్ అంశానికి సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు.

బ్రహ్మాండ నాయక.. భక్తజన పాలక

- కొనసాగుతున్న నరసింహుడి జయంత్యుత్సవాలు
- రమణీయంగా స్వామి రథోత్సవం





రథోత్సవంలో పాల్గొన్న భక్తులు, ఉభయ దేవేరులతో శ్రీ జ్వాలానరసింహస్వామి

ఆళ్లగడ్డ: భక్తుల గోవింద నామస్మరణలు.. వేదపండితుల వేదమంత్రోచ్చారణలు.. డప్పుల వాయిద్యాల మధ్య బుధవారం శ్రీ జ్వాలానరసింహుడి రథోత్సవం నేత్ర పర్వంగా సాగింది. శ్రీ అహోబిలేశుడి జయంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదట ఎగువ అహోబిలంలో వెలసిన స్వామి రథోత్సవం నిర్వహించారు. భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ రథం లాగారు. నిత్యపూజల్లో భాగంగా ఉత్సవమూర్తులైన జ్వాలా నరసింహస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు వేద పండితుల ఆధ్వర్యంలో అభిషేకం, తిరుమంజనం నిర్వహించి నూతన పట్టు వస్త్రాలు, పసిడి ఆభరణాలతో అలంకరణ చేశారు. ముస్తాబైన ఉత్సవ మూర్తులను ప్రత్యేక పల్లకీలో తీసుకొచ్చి దేవాలయం బయట ఉన్న రథంపై ఆశీనులు చేశారు. అనంతరం కొబ్బరికాయ సమర్పించి హారతిచ్చి రథోత్సవాన్ని ప్రారంభించారు. దేవస్థాన మాడ వీధుల్లో ఈ వేడుక కనుల పండువగా జరిగింది.

చౌడేశ్వరీదేవి సన్నిధిలో హైకోర్టు జడ్జి



అమ్మవారి ప్రసాదం స్వీకరిస్తున్న హైకోర్టు జడ్జి బి.శ్యాంసుందర్, కుటుంబ సభ్యులు

బనగానపల్లె రూరల్: మండలంలో నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారిని హైకోర్టు జడ్జి బి.శ్యాంసుందర్ కుటుంబ సభ్యులు బుధవారం సాయంత్రం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ప్రధాన గోపురం నుంచి కార్యనిర్వహణాధికారి రామానుజన్, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో కొలువైన అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకం తదితర పూజలు నిర్వహించారు. జడ్జి శ్యాంసుందర్ కుటుంబ సభ్యులను పూలమాలలతో సన్మానించి అమ్మవారి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో డోన్ ఆర్డీఓ వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సీఐ పులిశేఖర్, నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ పీఆర్ వెంకటేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

ఆళ్లగడ్డ: హైకోర్టు న్యాయమూర్తి బి.శ్యాంసుందర్ ఎగువ, దిగువ అహోబిలం క్షేత్రాల్లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకుడు వేణుగోపాలన్ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో జడ్జికి స్వాగతం పలికారు.

పీజీ పరీక్షలకు 27 మంది గైర్హాజరు

కర్నూలు సిటీ: ఆర్‌యూ పీజీ పరీక్షలకు బుధవారం 27 మంది గైర్హాజరయ్యారు. వర్సిటీతోపాటు ఉమ్మడి జిల్లాలో ఏర్పాటు చేసిన ఐదు కేంద్రాల్లో జరిగిన పరీక్షలకు 600 మంది విద్యార్థులకుగాను 573 మంది హాజరైనట్లు వర్సిటీ అధికారులు తెలిపారు.

WISDOM MEDICAL ACADEMY
Opp: Medical College, Kurnool.
Walk-in-Interview
Neet Long Term Faculty
(Physics, Chemistry, Botany, Zoology)
Required Non-Teaching Staff
AO, Accountant, PRO's, Lady Telecaller's, Computer Operaters, Office Boy
Interviews at
V.R.Plaza, Birla Compound,
Cell: 9177 177 289

ఏజెంట్లు కావలెను 38
ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రములలో అత్యధికంగా 489 బ్రాంచీలతో దిగ్విజయంగా నడుస్తున్న మా సంస్థకు ఈ దిగువ కేంద్రములలో బ్రాంచి నడుపుటకు ట్రాన్స్ పోర్ట్ రంగంలో అనుభవం కలిగి గోడౌన్ వసతి, ధరావత్తు, ష్యూరిటీ ఇవ్వగలిగేవ వారి నుండి ధరఖాస్తులు కోరబడుచున్నవి.
1. ఆళ్ళగడ్డ
2. ఆత్మకూరు
KRANTI
ROAD TRANSPORT (P) LTD.,
REGULAR PARCEL SERVICE
H.O. 5th Road, Autonagar, VIJAYAWADA-520007,
8179730999, 7799139999
Email: krantiroadtransport@gmail.com

ఊరంతా పెరటి తోటలు!

- అమ్మిరెడ్డినగరంలో కోనసీమను తలపించే పచ్చదనం
- ప్రతి గడప వద్ద పండ్లచెట్లు, పూల మొక్కలు
- సీజన్‌లో గ్రామమంతా పండ్లవాసనే



పండ్లు, పూల మొక్కలతో నిండిన ఓ ఇల్లు

దొర్నిపాడు: అమ్మిరెడ్డినగరం చిన్న గ్రామం. 206 గృహాలు, 1062 జనాభా, 610 మంది ఓటర్లు ఉన్నారు. అలాంటి ఈ ఊరిలో అడుగు పెట్టగానే మామిడి మాధుర్యం పలకరిస్తే..పూల మొక్కలు స్వాగతం పలుకుతాయి. అరటి ఆకలి తీరుస్తుంది. ఈ గ్రామస్తులకు పండ్లు, పూలు మొక్కలంటే మహాప్రాణం. ఎంతగా అంటే ఇల్లు పూరి గుడిసె అయినా పర్వాలేదు గానీ మొక్కలైతే తప్పని సరిగా ఉండాలన్నదే వారి సంకల్పం .ఇక్కడ నివసించే వారు 60 ఏళ్ల క్రితం కోస్తా ప్రాంతం నుంచి వచ్చిన వారు. సమీపంలోని రామచంద్రాపురం, భాగ్యనగరం, ఉమాపతి నగరం, వెంకటేశ్వర నగరంలలో కూడా వారే ఎక్కువగా నివసిస్తున్నారు. దీంతో ఆయా గ్రామాలు పచ్చని చెట్లతో కోనసీమను తలపిస్తుంటాయి.



➡ ఇక్కడ చిత్రంలో మామిడి పండ్లు చూపుతున్న వ్యక్తిపేరు చిన్నమస్తాన్‌రెడ్డి. ఈయన నివాసం ఉండేది చిన్న పెంకుటిల్లు అయినా, తన ఐదు సెంట్ల విస్తీర్ణంలో వివిధ రకాల పండ్ల మొక్కలను పెంచుతున్నారు. ప్రస్తుతం మామిడిలో తినేందుకు తీపి, ఊరగాయ కోసం మరో రకం మామిడి, నిత్యం తినేందుకు చిత్తూరు కాయలతో పాటు సపోట, అరటి, నిమ్మ, బత్తాయి వంటి పండ్ల చెట్లను పెంచుతున్నాడు. తెలిసిన వాళ్లు ఎవరైనా అడిగితే కొన్నివృక్షను దానంగా ఇస్తుంటాడు.



➡ పనస పండ్లను చూపుతున్న ఈమె పేరు ప్రమీలమ్మ. ఈమెకు పండ్లు, పూలమొక్కలు అంటే ప్రాణం. ఇంటి ఆవరణలో రోజా, గుండుమల్లె, సన్నజాజి వంటి పూల మొక్కలతో పాటు అరటి, జామ, సపోట మామిడి దాన్నిమ్మ తదితర పండ్ల చెట్లతో పాటు పనస చెట్లను పెంచుతూ ఉంది. మూడేళ్ల క్రితం నాటిన పనస చెట్టు ఈ ఏడాది నుంచి ఫలాలను ఇస్తుంది. సహజ సిద్ధంగా మా ఇంట్లో మేము పండించిన పనస పండ్లు తినడం ద్వారా కలిగే అనుభూతి వర్ణించలేనిదని ప్రమీలమ్మ సంతోషం వ్యక్తం చేస్తోంది.

ఇలా వీరిద్దరే కాదు ఊరంతా పండ్ల మొక్కలు పెంచుతున్నారు. నివసించే ఇల్లు చిన్నగున్నా పర్వాలేదు కానీ వారికి పెరటితోట ఉండాల్సిందే. ఇది దొర్నిపాడు మండలం అమ్మిరెడ్డినగరం వాసుల ప్రత్యేకత.

ఇంటింటా మామిడి

ప్రస్తుతం మామిడి పండ్ల సీజన్ కావడంతో ఏ ఇంటి వద్దకు వెళ్లినా మామిడి మాధుర్యమే గుబాళిస్తుంది. ఎక్కడ చూసినా మామిడి పండ్లు గుత్తులు గుత్తులుగా వేలాడుతూ కనిపిస్తుంటాయి. రోడ్ల వెంట నడుస్తుంటే చేతికి అందే ఎత్తులోనే ఇవి ఉన్నాయి. అలాగే టెంకాయ చెట్లు కూడా ప్రతి గడపలో ఉన్నాయి. అదిగో టెంకాయ చెట్లు కనిపించేదే అమ్మిరెడ్డినగరం అని చెప్పుకునేంతా ఏపుగా అవి పెరిగాయి.



ఆ ఊర్లలో పండ్లు, పూలు కొనరు

ఈ ప్రాంతంలో బాగా పంటలు పండే నేలలున్నాయి. దీంతో ఏ రకం మొక్కలు నాటిన మంచి ఫలాలు, పూలు ఇస్తాయి. అంతేగాక ఈ ప్రాంతంలో ఎక్కువగా కోస్తా ప్రాంతం నుంచి వలస వచ్చి స్థిరపడి పోయిన వారు ఉన్నారు. ఆర్థికంగా, వ్యవసాయం పరంగా వీరు చుట్టుపక్కల పల్లె వాసులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కోస్తాలో ఎక్కడ చూసినా పండ్లు, కొబ్బరి చెట్లే కనిపిస్తాయి. వీరు ఇక్కడ కూడా వాటిని పెంచుతూ అదే వాతావరణం కల్పించుకున్నారు. రామచంద్రాపురం, భాగ్యనగరం, ఉమాపతి నగరం, వెంకటేశ్వర నగరం, అమ్మిరెడ్డి నగరానికి ఎవరైనా పండ్లు, పూలు తీసుకొస్తే వ్యాపారం జరగదు. ఎందుకంటే అవన్నీ ఆయా గ్రామస్తులు తమ ఇళ్లవద్దే పండించుకుంటారు.

ఇల్లు చూడం.. మొక్కలు కావాలి



మాకు నివాసానికి చిన్న పాక ఉన్న సరిపోతుంది కానీ పండ్లు, పూలమొక్కలు మాత్రం తప్పనిసరిగా ఉండాల్సిందే. అది కూడా పోటాపోటీగా పెంచుతాం. ఈ చెట్ల వల్ల మాకు మంచి జరుగుతుందనే భావన నిత్యం కలుగుతుంది. వేసవిలో మంచి పండ్లతో పాటు చల్లని నీడ లభిస్తుంది. మొక్కలతో స్వచ్ఛమైన ఆక్సిజన్ అందుతుందని మా పెద్దలు చెబుతుంటారు.

– మాధవి, అమ్మిరెడ్డినగరం

చాలా అందంగా ఉంటుంది ఆ ఊరు



అమ్మిరెడ్డినగరం మంచి ఆహ్లాదం పంచుతుంది. ప్రతి ఇంటి ఆవరణలో పండ్లు, పూల మొక్కలు కనిపిస్తాయి. వేసవిలో ఆ ఊరికి వెళ్లితే చల్లని వాతావరణం ఉంటుంది. ఊరంతా చెట్లతో నిండి ఉంటుంది. ఈ గ్రామస్తులు వ్యవసాయం, పండ్లు, పూల మొక్కలు పెంచడంలో ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

–నాగ అనసూయ, ఎంపీడీఓ, దొర్నిపాడు

వ్యవసాయ మార్కెట్ కమిటి, డోను

ఆర్.ఓ.సి.నెం.05/2023 **టెండరు నోటీసు** తేది. 03-05-2023

ఇందుమూలముగా హోటల్ యజమానులకు మరియు పాను షాపు నిర్వహించుకొను వారికి తెలియజేయడము ఏమనగా మార్కెట్ యార్డు నందు ప్రతి గురువారము పశువుల సంత మరియు ప్రతి శనివారము గొర్రెలు, మేకల సంత జరుగుచున్నందున హోటల్ యజమానులు శాఖాహార ఫలహారశాల నిర్వహించుటకు మరియు పాను షాపు నిర్వహించుకొనుటకు విడివిడిగా టెండర్లు పిలువబడుచున్నవి. కాలపరిమితి ఒక సంవత్సరము మాత్రమే ఇవ్వబడును. టెండరు షెడ్యూలు తేది. 04.05.2023 నుండి తేది. 11.05.2023 సాయంత్రము 5.00 గంటల వరకు కార్యాలయ పని వేళల యందు యివ్వబడును. సీల్డు టెండర్లు తేది. 11.05.2023 సాయంత్రము 5.00 గంటల వరకు స్వీకరించి మరునటి దినము అనగా 12.05.2023 సాయంత్రము 3.00 గంటలకు ప్రాంతీయ సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు, కడప వారి సమక్షములో టెండర్లు తెరువబడును. సదరు టెండర్లు ఏ కారణము తెలుపకనే రద్దు పరుచుటకు, వాయిదా వేయుటకు కమిటి వారికి అధికారము కలదు.
ఇతర విషయములకు కార్యాలయము పని వేళల యందు సంప్రదించవచ్చును.

సం/- వ్యవసాయ మార్కెట్ కమిటి, డోను

వాగులోకి దూసుకుపోయిన బొలెరో

సంజామల(కోవెలకుంట్ల): సంజామల మండలం నట్లకొత్తూరు– కమలపురి గ్రామాల మధ్యలో ప్రవహిస్తున్న వాగులోకి బుధవారం రాత్రి బొలెరో వాహనం దూసుకుపోయింది. కోవెలకుంట్లకు చెందిన ఆరుగురు వ్యక్తులు ఓ శుభకార్యం ముగించుకుని తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. నట్లకొత్తూరు మలుపువద్ద వాహనం అదుపు కాక పక్కనే ఉన్న వాగులోకి పడబోయింది. వాహనంలోని వ్యక్తులు పసిగట్టి వెనుక డోరును తెరుచుకుని బయటకు దూకారు. వెనుకడోర్ ఓపెన్ కాకపోయి ఉంటే పెద్ద ప్రమాదం జరిగేదని స్థానికులు పేర్కొంటున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సిర్వెళ్ల బ్రాంచ్, RO కర్నూలు
ఫోన్ నం. 08519-236080, ఇమెయిల్: ubin0825981@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఇంతకుముందరి ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖాపెట్టబడిన/ఛార్జ్‌చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి ఇంతకుముందరి ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడినదని, దిగువ తెలిపిన రుణగ్రహీత, గ్యారంటార్ మరియు కో-ఆబ్లిగెంట్ నుండి ఇంతకుముందరి ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి (పట్టికలో తెలియజేయబడింది) మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి "ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 25.05.2023న సమయం 15:00 గం నుండి 16:00 గం. వరకు విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు, కో-ఆబ్లిగెంట్‌కు మరియు గ్యారంటార్(ల)కు (వివరాలు పట్టికలో తెలియజేయబడినవి) ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. రిజర్వు ధర మరియు బయానా దిగువ పట్టికలో తెలిపిన విధంగా ఉంటాయి.

ఖాతా, రుణగ్రహీత/లు, గ్యారంటార్/లు, మొ.గువారి పేర్లు: A/c మెసర్స్ నూరాని హార్డ్‌వేర్ మెసర్స్ నూరాని హార్డ్‌వేర్ (ప్రొటీన్స్), డి.నం.7/427, నూరాని మసీదు, సిర్వెళ్ల, కర్నూల్ (జిల్లా), శ్రీ షేక్ అబ్దుల్ రహీమ్ బాషా (ప్రొప్రైటర్) తండ్రి అబ్దుల్ రసూల్, ఇ.నం.7-451/4A, నూరాని మహల్, సిర్వెళ్ల, కర్నూలు జిల్లా - 518563, శ్రీ షేక్ ముబారక్ (కో-ఆబ్లిగెంట్), ఇ.నం.7-451/4A, నూరాని స్ట్రీట్, సిర్వెళ్ల, కర్నూలు జిల్లా, ఆం.ప్ర. - 518563

చెల్లించవలసిన బకాయి మొత్తం: రూ.21,46,030.01 (ఇరవైఒక్క లక్షల నలభైఆరు వేల ముప్పయి రూపాయల ఒక్క పైస మాత్రమే)

నిర్మాణాత్మక స్వాధీనంలో ఉన్న ఆస్తి వివరణ

సిర్వెళ్ల సబ్-రిజిస్ట్రర్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కర్నూలు జిల్లా, సిర్వెళ్ల మండలం, సిర్వెళ్ల గ్రామం & పంచాయతీ, సర్వే నం.440/A పైకి, వార్డు నం.7 వద్దగల డి.నం.7-427 కలిగిన షేక్ అబ్దుల్ రహీమ్ బాషాకు చెందిన 72.6 చ.గ. విస్తీర్ణం గల భూమి మరియు భవనం యావత్తు. సరిహద్దులు: తూర్పు: రేలగి మాబున సైట్, పశ్చిమం: దారి, ఉత్తరం: కోదూరు దస్తగిరి సైట్, దక్షిణం: ఎస్. రహీమ్ బాషా ఇల్లు.

రిజర్వు ధర: రూ.17.87 లక్షలు (పదిహేడు లక్షల ఎనభైఏడు వేల రూపాయలు మాత్రమే)
బయానా: రూ.1,78,700/- బిడ్ పెంపుదల: 18000/-
IFSC CODE: UBIN0825981 A/C No: 259812010000152

అక్నాలెడ్జ్‌మెంట్/ పత్రికా ప్రచురణ తేదీ (ఏది ముందైతే అది) నుండి 15 రోజుల వరకు విడిపించుకునే హక్కు కలదు
బయానా దాఖలుకు చివరి తేది 24-05-2023 సా.5.00 గం. వరకు
ఇ-వేలం తేదీ మరియు సమయం: 25-05-2023, 15:00 గం. నుండి 16:00 గం. మధ్య. వేలం చివరి 10 నిమిషాలలో బిడ్ వేసినట్లయితే వేలం చివరి సమయం ప్రతీసారి 10 నిమిషాలు పొడిగించబడును.
అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం www.unionbankofindia.co.in మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ www.mstcecommerce.comలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయగలరు.
(పైన తెలిపిన సదరు తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లకు మరియు గ్యారంటార్‌కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించబడును)
తేది: 03.05.2023, ప్రదేశం: కర్నూలు సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సిర్వెళ్ల బ్రాంచ్, RO కర్నూలు
ఫోన్ నం. 08519-236080, ఇమెయిల్: ubin0825981@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఇంతకుముందరి ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖాపెట్టబడిన/ఛార్జ్‌చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి ఇంతకుముందరి ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడినదని, దిగువ తెలిపిన రుణగ్రహీత, గ్యారంటార్ మరియు కో-ఆబ్లిగెంట్ నుండి ఇంతకుముందరి ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి (పట్టికలో తెలియజేయబడింది) మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి "ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 25.05.2023న సమయం 15:00 గం నుండి 16:00 గం. వరకు విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు, కో-ఆబ్లిగెంట్‌కు మరియు గ్యారంటార్(ల)కు (వివరాలు పట్టికలో తెలియజేయబడినవి) ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. రిజర్వు ధర మరియు బయానా దిగువ పట్టికలో తెలిపిన విధంగా ఉంటాయి.

ఖాతా, రుణగ్రహీత/లు, గ్యారంటార్/లు, మొ.గువారి పేర్లు: 1. శ్రీ కల్లా వెంగన్న (రుణగ్రహీత), తండ్రి కల్లా తిమ్మన్న, ఇ.నం.3-27-88, గోస్పాడు, తిమ్మారెడ్డినగర్, యల్లూరు, గోస్పాడు, కర్నూలు జిల్లా - 518753. 2. శ్రీ కె. విజయ్‌కుమార్ (సహ-రుణగ్రహీత), తండ్రి కె. యాగన్న, ఇ.నం.3-27-88, తిమ్మారెడ్డి నగర్, యల్లూరు, గోస్పాడు, కర్నూలు జిల్లా - 518753

చెల్లించవలసిన బకాయి మొత్తం: రూ.12,86,131.90 (పన్నెండు లక్షల ఎనభైఆరు వేల నూట ముప్పయి ఒక్క రూపాయల తొంభై పైసలు మాత్రమే)

నిర్మాణాత్మక స్వాధీనంలో ఉన్న ఆస్తి వివరణ

సిర్వెళ్ల ఎస్ఆర్ఓ మరియు కర్నూలు జిల్లా, గోస్పాడు మండలం, యల్లూరు గ్రామం మరియు పంచాయతి వద్దగల సర్వే నం.350/1A, 350/2A, 350/2B, బ్లాక్ నం.3, ఇ.నం.3-81 వద్దగల శ్రీ కల్లా వెంగన్నకు చెందిన 145.20 చ.గ. విస్తీర్ణం గల నివాస భూమి మరియు భవనం యావత్తు. సరిహద్దులు:- తూర్పు: కల్లా నాగన్న కల్లం, పడమర: దారి, ఉత్తరం: మస్తాన్ భూమి, దక్షిణం: మంగళగిరి వెంకటేశ్వర్లు ఖాళీ సైట్.

రిజర్వు ధర: రూ.17.20 లక్షలు (పదిహేడు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే)
బయానా: రూ.1,72,000/- బిడ్ పెంపుదల: 18,000/-
IFSC CODE: UBIN0825981 A/C No: 259812010000152

అక్నాలెడ్జ్‌మెంట్/ పత్రికా ప్రచురణ తేదీ (ఏది ముందైతే అది) నుండి 15 రోజుల వరకు విడిపించుకునే హక్కు కలదు
బయానా దాఖలుకు చివరి తేది 24-05-2023 సా.5.00 గం. వరకు
ఇ-వేలం తేదీ మరియు సమయం: 25-05-2023, 15:00 గం. నుండి 16:00 గం. మధ్య. వేలం చివరి 10 నిమిషాలలో బిడ్ వేసినట్లయితే వేలం చివరి సమయం ప్రతీసారి 10 నిమిషాలు పొడిగించబడును.
అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం www.unionbankofindia.co.in మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ www.mstcecommerce.comలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయగలరు.
(పైన తెలిపిన సదరు తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లకు మరియు గ్యారంటార్‌కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించబడును)
తేది: 03.05.2023, ప్రదేశం: కర్నూలు సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

లోకేష్‌కు రాజకీయ పరిజ్ఞానం లేదు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

- కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

కోడుమూరు రూరల్: నారా లోకేష్‌కు రాజకీయ పరిజ్ఞానం లేదని కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్(కుడా) చైర్మన్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం కోడుమూరు సొసైటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో కోడుమూరు నియోజకవర్గంలో రూ.300కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని, పనులను చూపించేందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నామంటూ లోకేష్, టీడీపీ నేతలకు సవాల్ విసిరారు. గాజులదిన్నె రిజర్వాయర్ పెంచేందుకు ప్రభుత్వం రూ.55కోట్లను మంజూరు చేసిందన్నారు. కోట్ల విజయభాస్కరరెడ్డి స్ఫూర్తితో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని తాను రాజకీయాల్లో కొనసాగుతున్నానన్నారు. అక్రమాలకు పాల్పడాల్సిన ఖర్మ తమకు లేదన్నారు. తెలంగాణలో పుట్టి పెరిగిన లోకేష్‌కు రాయలసీమ పరిస్థితులెలా తెలుస్తాయని ప్రశ్నించారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఎవరో రాసిచ్చిన చీటీలను చదువుతూ లోకేష్ పాదయాత్ర చేస్తుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. విలేకరుల సమావేశంలో కోడుమూరు జెడ్పీటీసీ సభ్యులు రఘునాథ్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ క్రిష్ణారెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు ప్రవీణ్‌కుమార్, ఈశ్వర్‌రెడ్డి, రవికుమార్ రెడ్డి, రమేష్‌నాయుడు, వేణుగోపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, శివరాముడు, తేనేశ్వరరెడ్డి, వెంకటశివుడు, ధరణేశ్వరరెడ్డి, లింగన్న, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఖైదీ మృతి

కర్నూలు: కడప సెంట్రల్ జైలులో యావజ్జీవ శిక్ష అనుభవిస్తూ అనారోగ్యానికి గురై కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక తెలుగు రామాంజనేయులు మృతిచెందాడు. నంద్యాల జిల్లా వెలుగోడు గ్రామానికి చెందిన తెలుగు జమ్మన్న 2007లో హత్యకు గురయ్యాడు. ఈ కేసులో తెలుగు రామాంజనేయులు ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. కర్నూలు జిల్లా సెషన్స్ కోర్టు రామాంజనేయులుకు 2017లో యావజ్జీవ శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. అప్పటి నుంచి కడప సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. కిడ్నీ జబ్బు, షుగర్‌తో పాటు గ్యాంగ్రీన్ జబ్బు తీవ్రం కావడంతో గత నెల 18వ తేదీన జైలు అధికారులు కర్నూలుకు తీసుకువచ్చి ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి చికిత్సలు చేయించారు. కోలుకోలేక మంగళవారం రాత్రి మృతిచెందాడు. కడప జైలు సూపరింటెండెంట్ ప్రకాష్ ఫిర్యాదు మేరకు మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి కర్నూలు ఆర్‌డీఓ హరిప్రసాద్ సమక్షంలో మృతదేహానికి పంచనామా నిర్వహించారు.

విలువలేని 'విష్ణు'చక్రం!

పొమ్మనలేక పొగబెట్టిన టీడీపీ
- లోకేష్ పాదయాత్రలో దక్కని ప్రాధాన్యత
- ప్రశ్నార్థకంగా మారిన రాజకీయ భవిష్యత్

కోడుమూరు: రాజకీయంగా కోడుమూరు నియోజకవర్గంలో ఓ వెలుగు వెలిగిన విష్ణువర్ధన్‌రెడ్డి రాజకీయ భవిష్యత్ ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. 2014లో జిల్లా పరిషత్ చైర్మన్ పదవి టీడీపీ చేజిక్కించుకోవడంలో కీలకంగా వ్యవహరించిన విష్ణుకు కోడుమూరు నియోజకవర్గంలో ఆ పార్టీ పెద్దపీట వేసింది. అయితే ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు కోట్ల, కేఈ సోదరులకే అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నారు. నేరుగా చెప్పకపోయినా విష్ణు పార్టీలో ఉన్నా లేనట్లుగానే అధిష్టానం వ్యవహరిస్తోంది. తాజాగా లోకేష్ పాదయాత్రలోనూ కోట్ల ఇచ్చిన రూట్ మ్యాప్‌నే పరిగణనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో విష్ణు కూడా అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈనెల 2న యాత్ర కోడుమూరు నియోజకవర్గంలోకి ప్రవేశించగా బొకే అందజేయడంతో విష్ణు పాత్ర ముగిసింది. రెండోరోజు కోడుమూరులో బసచేసిన లోకేష్‌ను విష్ణు ప్రత్యేకంగా కలిసి మాట్లాడి వెళ్లిపోయారు. ప్రత్యక్షంగా ఆయనకు ఎక్కడా ప్రాధాన్యత దక్కకపోవడం టీడీపీలోనే చర్చనీయాంశంగా మారింది. టీడీపీని నమ్ముకుంటే ఏ స్థాయి నాయకులకైనా చివరకు ఇలాంటి అనుభవం తప్పదనే అభిప్రాయం వినిపిస్తోంది.

యువగళంలో 'గౌరు'కు చుక్కెదురు

కర్నూలు: నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రలో టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డికి చేదు అనుభవం ఎదురైంది. కల్లూరు మండలం రేమడూరు వద్ద నారా లోకేష్ విడిది చేసిన శిబిరంలోకి గౌరు దంపతులు వెళ్లేందుకు ప్రయత్నించగా అక్కడ కాపలాగా ఉన్న వలంటీర్లు అడ్డుకున్నారు. దీంతో గౌరు అనుచరులు, యువగళం సభ్యుల మధ్య తోపులాట జరిగింది. గౌరు వెంకటరెడ్డి అనుచరులు వలంటీర్లపై చేయి చేసుకుని తోసేశారు. అనంతరం గౌరు దంపతులు శిబిరంలోకి వెళ్లారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన వలంటీర్లు అక్కడ విధులు నిర్వహించకుండా అలక వహించారు. దీంతో శిబిరం లోనుంచి బయటకు వచ్చిన గౌరు దంపతులు వలంటీర్లకు క్షమాపణ చెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది.

ప్రైవేట్ స్కూల్ బస్సు ఢీకొని ఒకరు మృతి

- ఇద్దరికి గాయాలు

కర్నూలు: రోడ్డుపై నిల్చొని మాట్లాడుతున్న ముగ్గురు వ్యక్తులను ఓ ప్రైవేట్ బస్సు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. కర్నూలు మండలం ఉల్చాల గ్రామానికి చెందిన కురువ శివ కుటుంబ సభ్యులతో కలసి నాగలాపురం రోడ్డులో ఉన్న పొలానికి పనుల కోసం వెళ్లాడు. ఉల్చాల గ్రామానికి చెందిన రాముడు, తిమ్మప్పలు ద్విచక్ర వాహనంపై అదే రోడ్డు గుండా నాగలాపురానికి వెళ్తుండగా పొలం పనుల్లో ఉన్న కురువ శివ కనిపించాడు. వారిని రోడ్డుపై ఆపి కురువ శివ మాట్లాడుతుండగా అదే సమయంలో గౌతమ్ స్కూల్‌కు చెందిన బస్సు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ముగ్గురూ తీవ్ర గాయాలకు గురయ్యారు. ఇద్దరిని ఆటోలో, మరొకరిని 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక కొద్దిసేపటికే కురువ శివ మృతిచెందాడు. రాముడు, తిమ్మప్పలు చికిత్స పొందుతున్నారు. బస్సు డ్రైవర్ సుబ్బుశేఖర్‌రెడ్డి నిర్లక్ష్యం వల్లే ప్రమాదం చోటుచేసుకుందని మృతుడి సోదరుడు సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు అర్బన్ తాలూకా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదంలో మృతిచెందిన కురువ శివ

క్లుప్తంగా

లోకాయుక్త చైర్మన్‌ను కలసిన జేసీ



జస్టిస్ పీ లక్ష్మణ్‌రెడ్డికి పూలబోకేను అందిస్తున్న జేసీ నారపురెడ్డి మౌర్య

కర్నూలు(అర్బన్): ఏపీ రాష్ట్ర లోకాయుక్త చైర్మన్ జస్టిస్ పీ లక్ష్మణ్‌రెడ్డిని జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం ఆమె స్థానిక లోకాయుక్త కార్యాలయానికి వెళ్లి జస్టిస్ లక్ష్మణ్‌రెడ్డికి పూల బోకేను అందించారు.

నకిలీ విత్తనాలమ్మితే కఠిన చర్యలు

కర్నూలు(అగ్రికల్చర్)/కోడుమూరు రూరల్: నకిలీ విత్తనాలు, పురుగు మందులు అమ్మినా, ఎరువులను కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి పీఎల్ వరలక్ష్మి హెచ్చరించారు. బుధవారం కర్నూలులోని ఉద్యాన భవన్‌లో, కోడుమూరులోని మండల పరిషత్ సమావేశ భవనంలో ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్లు, హోల్‌సేల్ వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఆయా సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ.. విత్తనాలు, పురుగుమందులు, రసాయన ఎరువులకు సంబంధించి కొత్త స్టాక్ వచ్చినపుడు విధిగా వ్యవసాయ శాఖకు తెలియచేయాల్సి ఉందన్నారు. ఏ జిల్లాకు లైసెన్స్ తీసుకొని ఉంటే జిల్లా పరిధిలోని రైతులకే విత్తనాలు, ఎరువులు విక్రయించాలని ఆదేశించారు. ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి అధికంగా వసూలు చేసినా లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. అనుమతి లేని విత్తనాలు, మందులమ్మితే కేసులు నమోదుకు వెనకాడబోమన్నారు. జిల్లాలో ఎరువులు, మందుల కొరత లేదని, డీలర్లు ఎవరూ కృత్రిమ కొరత సృష్టించరాదన్నారు. స్టాకు వివరాలను ప్రతి రోజు బోర్డుపై నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను డీలర్లు కచ్చితంగా పాటించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఏడీఏలు సాలురెడ్డి, వెంకటేశ్వర్లు, ఏఓలు శశిధర్‌రెడ్డి, శ్రీవర్ధన్‌రెడ్డి, మల్లేష్ కుమార్, శ్రీనివాసరెడ్డి, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ధరలు (క్వింటాల్‌కు రూ.లలో)

పంట	కనిష్టం	గరిష్టం
వేరుశెనగ	3,002	6,649
పొద్దుతిరుగుడు	4,509	4,509
ఆముదం	4,869	5,314
వాము	4,220	17,099
ఉల్లి	301	301
ఎండు మిర్చి	3,099	18,890
శనగలు	4,416	4,570
కందులు	3,190	8,032
మొక్కజొన్న	1,301	1,769
మినుములు	6,869	7,269

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ ఇంటర్ ఫెయిలైన విద్యార్థులకు అన్ని సబ్జెక్టులలో కోచింగ్, ఇంగ్లీష్ బేసిక్ స్కూల్స్ మరియు ఇంగ్లీష్ గ్రామర్ కోచింగ్ కొరకు. సంప్ర: 94943 88185, 94939 02958 [L-799148]

PARAMEDICAL
■ B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-1404]

REAL ESTATE
PLOT FOR SALE
■ ఓర్వకల్లు–శకునాల సోలార్ పార్కు ప్రక్కన 30×40 (2.75 సెంట్లు) ఓపన్ ప్లాట్లు అమ్మకానికి కలవు. సెంటు 1.10 లక్షలు మాత్రమే. సంప్ర: నితిక డెవలపర్స్ 98884 24222 [L-798953]

FLAT FOR SALE
■ కర్నూలు బళ్ళారి చౌరస్తాకు సమీపంలో శిల్పా నందనవనం అపార్ట్‌మెంట్‌లో 1160 SFT గల డబుల్ రూం ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర: 98852 53819 [L-799402]

SERVICES
BUSINESS OFFER
■ మా కంపెనీ యొక్క టీ పొడర్ డిస్ట్రిబ్యూటర్స్ మండలాల వారిగా తక్కువ పెట్టుబడితో కావలెను. మార్కెటింగ్ సపోర్టు. సంప్ర: 86183 16297 [L-798958]

బంగారం కొనబడును
■ మీ బంగారం, వెండి, డైమండ్స్, బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టు వున్నవి, మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డ్ ట్రేడింగ్ కం. 73821 14647 [V-6126]

WANTED
■ లేడీ టెలికాలర్స్ కావలెను. (ఆఫీస్/Work From Home) With Good Communication Skills జీతం: 8,000/- to 15,000/-. నియర్ గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. 96664 05019 [L-799404]
■ SSC/INTER/ డిగ్రీ, ITI, డిప్లొమా (P/F) అయ్యి ఖాళీగా వున్న 39 స్త్రీ/పులు కావలెను. జీ: 13 వేలు+ DA 6 వేలు+బోనస్+ఫ్రీ రూం. Opp: శ్రీనివాస టాకీస్, కల్లూరు రోడ్, కర్నూలు. 80748 16824 [L-799406]
■ రిటైర్డ్ పర్సన్స్, RMP వ్యాపారస్తులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, ఎల్ఐసి ఏజెంట్లకు సువర్ణ అవకాశం. ఎటువంటి పెట్టుబడి లేకుండా అధిక ఆదాయం పొందే సువర్ణావకాశం. సంప్ర: 93901 67716 [L-799408]
■ ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కల్గిన లేడీ టెలికాలర్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి. కర్నూలు. సెల్: 94944 21947 [L-799407]
■ విజయడైరీ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అర్హత: 10th, అడ్రస్: 3 టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన, కర్నూలు. సంప్ర: 91547 32356 [L-799405]
■ New Goutham Vidyanikethan E/M School. K.Nagalapuram (V), Gudur (M), Kurnool. Wanted EM Teachers 1st Class to 10th Class. Contact: 97034 45167, 63010 91501 [L-798957]
■ 25 సెంట్ల ప్లాటు కేవలం రూ. 7 లక్షల 50 వేలు మాత్రమే. తక్కువ పెట్టుబడి ఎక్కువ భూమి అత్యధిక రాబడి సాయి ప్రాపర్టీస్ & ప్రాజెక్ట్స్ లిమిటెడ్. సంప్ర: 93901 67716 [L-799409]
■ Wanted Helpers (Boys). Salary: 10,000 +, Contact: Adil Collections, AbdullaKhan Estates, Kurnool. Cell: 80741 83760 [L-799401]

■ శ్రీ సాయి హనుమ క్లినిక్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర: సెంట్రల్ ప్లాజా, కర్నూలు. సెల్: 90594 39929, 82474 30412 [L-799403]
■ కర్నూలుకు అతిదగ్గరలో గల రాగమయూరి గ్రీన్‌హిల్స్ నందు స్కార్పియోకి డ్రైవర్‌గా పనిచేయుటకు ఆసక్తిగలవారు వెంటనే సంప్ర: 73309 24873, 90105 01799 [L-798956]
■ కర్నూలు ప్రముఖ షాపింగ్ మాల్‌లో పనిచేయుటకు అనుభవం గల మేనేజర్ ఫ్లోర్ ఇన్‌చార్జ్, సేల్స్‌మెన్స్, సేల్స్ గర్ల్స్, అకౌంటెంట్ & క్యాషియర్స్. జీతం: 10,000/- నుండి 25,000/- వరకు. సంప్ర: 89853 59900 [L-799400]
■ 4వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు తప్పులు లేకుండా చదవడం, రాయడం, నేర్పించాలనుకుంటున్నారా? కరోనా సమయంలో మీ అబ్బాయి, అమ్మాయి కోల్పోయిన చదువును అతి తక్కువ సమయంలో తిరిగి పొందాలనుకుంటున్నారా? తరగతులు మే 2 నుంచి ప్రారంభం. హాస్టలు వసతి కలదు. సెల్: 94939 02958 [L-799149]
■ ప్రముఖ విద్యాసంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ. జీతం+ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర: V.R. ప్లాజా, బిర్లా కాంపౌండ్, కర్నూలు. 90308 20894/895 [L-798955]
■ Job Vacancy: Age:18 to 30, 10th to Any Degree, Office Job 18000 to 25000/- work from home 15000 to 18000/- ✆ 7981262916 [T-190439]
■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రసులు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం : 15000 + ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786220]
■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 16K–18K. విజయవాడ ఫోన్ : 9640528899 / 9640648899 [HA-99]

■ బ్యాంక్స్‌లో పర్మినెంట్‌గా (Office work) ఖాళీలు : 210 Q: 10th-డిగ్రీ, కంప్యూటర్ ఆపరేటర్స్, క్లర్క్స్, అటెండర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, క్యాషియర్స్, PO's జీ॥ 24000/- Ph: 7816010774 [H-781419]
■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP, Dr., Q: 5th - డిగ్రీ. 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd. Ph: 7995984445 [HA-114]
■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్స్, ఆయాలు, భార్యభర్తలు కావలెను. ఫోన్ 9391036931, 9246585901 [HA-10756]
■ నోబుల్ హెల్త్‌కేర్ సర్వీసెస్ అనంతపురము నందు వృద్ధులు, బెడ్ రీడన్ పేషెంట్స్ పక్షవాతం పేషెంట్స్, బేబీ కేర్, కేర్ టేకర్స్ 24 గంటలు పనిచేయుటకు ఓర్పుగల ఆయాలు, నర్సులు ఆడ మరియు మగ కావలెను. వారికి ఆకర్షణీయమైన జీతం మరియు ఉచిత భోజనము వసతి సదుపాయం కలదు. వివరాలకు సంప్రదించవలసిన నెంబర్లు 6301341831, 9441018078, 9441018046. [A-7984]
■ డైరెక్ట్ జాబ్ 18–50 సం॥ల మహిళలు మాకంపెనీ కొరకు వెంటనే కావలెను. ఉచిత వసతి+ భోజనం, జీ॥ 16–30వేల వరకు. స్పాట్ జాయినింగ్. ఫోన్ : 8886733005 / 008 [HA-10830]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.